మణుగూరు టౌన్: జాతీయ జెండా ఎగురవేస్తున్న రేగా కాంతారావు, ఇల్లెందులో ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట: గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే, దుమ్ముడూడెం: బీఆర్ఎస్ కార్యాలయం వద్ద.., టేకులపల్లిలో బీఆర్ఎస్ నాయకులు, చర్ల: సత్యనారాయణపురం వెటర్నరీ ఆస్పత్రిలో..

అశ్వారావుపేట: మసీదు వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ముస్లిం, బూర్గంపహాడ్: బ్రిలియంట్ విద్యార్థులు

మువ్వన్నెల జెండా రెపరెపలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వాడవాడలా జాతీయజెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పలు సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షించారు. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల వెనుక ఎంతోమంది పోరాట యోధుల త్యాగం దాగి ఉందని, ఆ త్యాగాల వీరులను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ ఉన్నతస్థానంలో నిలువాలని సూచించారు. విద్యాసంస్థల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి.

- నమస్తే నెట్‌వర్క్

చుంచుపల్లి: జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో.. పాల్వంచ రూరల్: ఎఫ్‌డీవో కార్యాలయంలో..

ఇల్లెందు: జెండా ఆవిష్కరిస్తున్న దిండిగాల రాజేందర్, కరకగూడెం: తహసీల్దార్ కార్యాలయంలో.. ఆళ్లపల్లి: పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రతీశ్ పినపాక: తహసీల్దార్ కార్యాలయంలో.. పాల్వంచ: స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో.., దమ్మపేటలో న్యాయమూర్తి, న్యాయవాదులు

అన్నపురెడ్డిపల్లి: ఎంపీడీవో మహాలక్ష్మి. ఇల్లెందు రూరల్: ఏరియా జనరల్ మేనేజర్ కృష్ణయ్యక, అశ్వారావుపేట టౌన్: పంచాయతీ కార్యాలయంలో.. రామవరం: ఏరియా జీఎం కార్యాలయంలో.. బూర్గంపహాడ్: సైనికులను సత్కరిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో, ఇల్లెందు: సబ్‌జైల్లో కీర్తి చంద్రికరెడ్డి

మణుగూరు టౌన్: విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు, చర్ల: రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు, కొత్తగూడెం, రామవరం: సాంస్కృతి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, టేకులపల్లి:100 అడుగుల జాతీయజెండాలో గ్రావిటీ ప్రీమియర్ పాఠశాల విద్యార్థులు

అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎండీ

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సీఎండీ

రామవరం, జనవరి 26: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్‌లో ప్రగతి వనం పార్క్ అభివృద్ధి పనులను సీఎండీ బలరాం ఆదివారం ప్రారంభించారు. కెఫెటేరియాను, కల్యాణవనం పార్కును, గౌతమ్‌పూర్ ఏరియాలో ప్రొఫెసర్ జయశంకర్ క్రీడా ప్రాంగణాన్ని కూడా ప్రారంభించారు. డైరెక్టర్లు సత్యనారాయణరావు, వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎంలు సూర్యనారాయణ, శాలెంరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, జనవరి 26: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బీఆర్ఎస్ ఆఫీసులో గణతంత్ర వేడుకలు

కొత్తగూడెం అర్బన్, జనవరి 26: బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగానే నేడు వెనుకబడిన వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరగలుగుతున్నారని అన్నారు. నాయకులు కాపు సీతాలక్ష్మి, అనుదీప్, దామోదర్, కొట్టి వెంకటేశ్వర్లు, లక్కినేని సురేందర్, తొగరు రాజశేఖర్, కాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

అన్నపురెడ్డిపల్లి: మంజూరు పత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే జారే, చుంచుపల్లి: మంజూరీ పత్రాలు ఇస్తున్న ఎస్పీ రోహిత్‌రాజ్, ఆర్డీవో మధు

అశ్వారావుపేట (ములకలపల్లి)/అన్నపురెడ్డిపల్లి/చంద్రుగొండ/టేకులపల్లి/భద్రాచలం/అశ్వాపురం/ కరకగూడెం/పినపాక/బూర్గంపహాడ్/ పర్ణశాల, జనవరి 26: సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, అధికారులు ఆదివారం అందజేశారు. అశ్వారావుపేట మండలం పాతరెడ్డిగూడెం, ములకలపల్లి మండలం చాపరాలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలం జానకీపురం, చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అందించారు. చుంచుపల్లి మండలం పెనుబల్లిలో ఆర్డీవో మధు, పాల్వంచ మండలం తోగ్గూడెంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అందజేశారు. ఆదేవిధంగా టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోరం, కలెక్టర్ జితేశ్ వి పాటిల్, భద్రాచలంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్, పర్ణశాల మండలం పెదకమలాపురం ఎమ్మెల్యే తెల్లం, కరకగూడెం మండలం రేగళ్ల, అశ్వాపురం మండలం తుమ్మల చెరువు, పినపాక మండలం భూపాలపట్నం, బూర్గంపహాడ్ మండలం సోంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలకు సంబంధించి మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటివారంలో అర్హులందరికీ మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, ఎస్పీ రోహిత్ రాజు, డీఎస్పీలు రెహమాన్, చంద్రభాను, జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్, సీఐ తాటిపాముల సురేశ్, ఎస్సై శ్రీకాంత్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏవోలు, డీటీలు, ఏపీవోలు శ్రీనివాస్, మాజీ సర్పంచులు, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్ణశాల: మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే తెల్లం, టేకులపల్లి: ఎమ్మెల్యే కోరం కనకయ్య,కలెక్టర్ జితేష్ వి పాటిల్, కరకగూడెంలో ఎమ్మెల్యే పాయం

భద్రాద్రి రామయ్యకు మహాదర్బార్ సేవ

విశ్వరూప సేవలో దర్శనమిస్తున్న భద్రాద్రి రామయ్య, పాల్గొన్న భక్తులు

భద్రాచలం, జనవరి 26: ధూప, దీప నైవేద్యాల నడుమ చుట్టూ 108 మంది అర్చనామూర్తులు, నడుమ జగాలను ఏలే జగదభిరాముడికి జరిగిన మహాదర్బార్ సేవ కనువిందు చేసింది. సర్వదేవతాలంకరణల నడుమ కొలువుదీరిన భద్రాద్రి రామయ్యకు ఆదివారం జరిగిన విశ్వరూప సేవ సుందరం...సుమనోహరంగా సాగింది. భక్తుల జయజయధ్వానాల నడుమ నిర్వహించిన విశ్వరూప సేవను వీక్షించిన భక్తులు సమ్మోహితులయ్యారు. వేదపండితులు, ఆలయ అర్చకులు విశ్వరూప సేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.

బేడా మండపంలో ప్రత్యేక పూజలు...

తొలుత స్వామివారి ఉత్సవమూర్తులను గర్భగుడి నుంచి మంగళవాయిద్యాల నడుమ బేడా మండపానికి తీసుకువచ్చి దీపారాధన, మహాప్రభుతోత్సవం చేశారు. స్వామివారికి సువర్ణ పుష్పార్చన, వేద విన్నపాలు, దండ దీపాంజలి, హారతి, అష్టోత్తర శతనామార్చనగావించారు. ఆ తర్వాత స్వామివారికి ప్రత్యేక కదంబ ప్రసాదం నివేదించారు.

కీర్తనలతో పులకించిన భద్రగిరి...

విశ్వరూప సేవను పురస్కరించుకుని బేడా మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. స్థానాచార్యులు స్థలశాయి, రామచంద్ర రఘువీర, రామచంద్ర రణధీర తదితర కీర్తనలు ఆలపించారు. జైశ్రీరామ్ నామస్మరణతో భద్రగిరి మార్మోగింది. విశ్వరూప సేవ అనంతరం ప్రసాదం స్వీకరించిన భక్తులు గర్భగుడిలో స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ప్రధాన అర్చకులు విజయరాఘవన్, ఈఈ రవీందర్, ఏఈవో శ్రావణ్‌కుమార్, భవానీ రామకృష్ణ, ఆలయ సూపరింటెండ్‌లు శ్రీనివాసరెడ్డి, కత్తి శ్రీను, ఆలయ అధికారులు, వేదపండితులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ సమావేశం

అశ్వాపురం, జనవరి 26: మండల కేంద్రంలోని ఎస్‌కేటీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించనున్న బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు హాజరవుతారని, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నాయకులు ఈదర సత్యనారాయణ, కందుల కృష్ణార్జునరావు, వెన్న అశోక్‌కుమార్, మునుకోటి ప్రమీల, ఈసంపల్లి సురేశ్, మందా హుస్సేన్, నరేశ్ పాల్గొన్నారు.

కోయభాషలో తెలుగులిపి ప్రశంసాపత్రాలు అందజేత

కోయబాషలో తెలుగు లిపి ప్రశంసాపత్రాలు అందిస్తున్న పీవో

భద్రాచలం, జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఐటీడీఏ పరిధిలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి విశిష్ట సేవలు అందించినందుకు తొలిసారిగా కోయబాషలో తెలుగులిపి ద్వారా ప్రశంసాపత్రాలు ముద్రించి వాటిని ఐటీడీఏ పీవో అధికారులకు ఆదివారం అందజేశారు. అనంతరం పీవో మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా కోయబాషను గిరిజనుల మరింత అర్థం చేసుకోవడం కోసం కోయభాషలో ముద్రించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, జనవరి 26: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

కేటీపీఎస్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

పాల్వంచ, జనవరి 26: కేటీపీఎస్‌లో 5వ దశలో 2000 సంవత్సరంలో జేపీఏలుగా నియమితులైన ఉద్యోగులు.. ఇన్నేళ్ల తర్వాత పాల్వంచలో ఒకే వేదికపై కలిశారు. హిల్ వ్యూ రిసార్ట్‌లో ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి 222 మంది జేపీఏలు పాల్గొన్నారు. దివంగతులైన మిత్రులకు కొవ్వొత్తులు, పూలమాలతో నివాళులర్పించారు.

రేపు నల్గొండలో రైతు మహాసభ

ఇల్లెందు రూరల్, జనవరి 26: నల్గొండలో మంగళవారం మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగే రైతు మహాసభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు అజ్మీర భావ్‌సింగ్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లెందులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో రాష్ట్ర రైతాంగానికి కుచ్చుటోపి పెడుతుందని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తూతూ మంత్రంగా గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. సమావేశంలో నాయకులు హరిప్రసాద్, జబ్బార్, సురేశ్‌నాయక్, ందాస్‌నాయక్, నందునాయక్, రమేశ్, అయిలు, నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐలయ్యకు నివాళి

కొత్తగూడెం అర్బన్/కొత్తగూడెం టౌన్/భద్రాద్రి కొత్తగూడెం జనవరి 26 (నమస్తే తెలంగాణ): సుజాతనగర్‌లో సీపీఎం నేత కాసాని ఐలయ్య మృతదేహాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, పలువురు నాయకులు ఆదివారం సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు. వనమా రాఘవేంద్రరావు, అన్వర్ పాషా, బత్తుల వీరయ్య, లావుడ్యా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తగూడెం గణేష్ టెంపుల్, జనవరి 26: టీజీవోస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, నాయకులు మహేష్, అమరనేని రామారావు, దస్రు, తిరుపతి, చలపతి తదితరులు పాల్గొన్నారు.